కర్నూలు । నంద్యాల
వార్త
20 జనవరి 2026 మంగళవారం పేజీలు 4

## హరిహర క్షేత్రంలో.. ధ్వజారోహణతో.. బ్రహ్మోత్సవాలు..!

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్.**

కర్నూలు సిటీ ప్రభాతవార్త జనవరి 19 : స్థానిక సంకల్పాగ్ నందు ఉన్న హరిహర క్షేత్రంలో శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ధ్వజారోహణ ఈరోజు చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన్ను సతీమణి శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సతీమణి శ్రీమతి శిల్ప గార్లతో కలిసి నూతనంగా నిర్మించిన యాగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం టీజీవిట్రస్ట్, బ్రాహ్మణసంఘ ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు తెలిపారు. అప్పటి నుంచి కూడా ఎంతో నియమ, నిష్ఠలతో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన విధంగా పూజలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన ఈ క్షేత్రంలో తిరుమలలో జరిగే విధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తలపెట్టి గత 20 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు టీజీ తెలిపారు. కర్నూలు ప్రజల పుణ్యఫలం, నియమ నిష్ఠలతో బ్రాహ్మణులు నిర్వహిస్తున్న పూజల ఫలితాల వలన ప్రతి బ్రహ్మోత్సవం ప్రారంభోత్సవం రోజున, అలాగే చివరి రోజు ఆయన చక్రస్నానం రోజున గరుడ పక్షి వచ్చి స్వామివారి ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి వెళ్లడం అనేది ఎంతో అద్భుత విషయమని అన్నారు. అలాగే చక్రస్నానం రోజున కూడా నదికి స్వామివారిని తీసుకు వెళ్లినప్పుడు విగ్రహం తేలికగా ఉండి, చక్రస్నానం అయిన తర్వాత తిరిగి తీసుకు వచ్చేటప్పుడు విగ్రహం ఎంతో బరువు పెరుగుతుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ఎంతో మహిమ ఉంటేనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. పది రోజులపాటు ఎంతో సంప్రదాయబద్ధంగా జరిగే బ్రహ్మోత్సవాల్లో కర్నూల్ నగర ప్రజలే కాకుండా, చుట్టుపక్కల వారు కూడా పాల్గొని స్వామివారి కృపను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో



బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరీభా పాఠశాలలో తాగునీటికి ముప్పు..
# అధికారులకు.. ఏదీ కనువిప్పు..!

**ఝుధేచ్ఛగా విద్యుత్ చౌర్యం - బాలికలకు పొంచివున్న ప్రమాదం**



**జూపాడుబంగ్లా, జనవరి 19, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని కస్తూరీభా బాలికల పాఠశాలలో విద్యార్థినీల సౌకర్యార్థం రూ.2.55 కోట్లతో డార్మెటరీ భవనాలు మంజూరైయాయి. అదే విధంగా సూమారు 70 లక్షల రూపాయలు అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరైయాయి. ఈ నిర్మాణం పనులు దక్కించుకన్న కాంట్రాక్టర్‌కు నీటి కోసం బోరు త్వవించుకునేందుకు నిధులు కూడా మంజూరు కావడం జరిగింది. అయితే కాంట్రాక్టర్ బోరువేయకుండా ఆ నిధులు స్వాహా చేసేందుకోసం కస్తూరీబా పాఠశాల తాగునీటి ట్యాంకుకు ఏకంగా విద్యుత్ మోటర్ అమర్చి నిర్మాణం పనుల క్యూరింగ్‌కు నీటి వినియోగిస్తున్నారు. దీంతో పాటుగా పాఠశాల లోని డార్మెటరి గదుల నుండి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకుని విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. అక్రమ విద్యుత్ వినియోగం వల్ల బాలికలకు ప్రమాదం పొంచి వుంది. ఈ పాఠశాలలో 320 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. కాంట్రాక్టర్ విద్యుత్ తీగలను ఇష్టానుసారంగా భూమిపై వేయడం వల్ల పొరబాటున బాలికలు అటుగా వెళ్లితే ప్రమాదానికి గురికావల్సిన పరిస్థితులు లేకపోలేదు. దొరికి దొంగ లేకపోతే దొర అన్న ఛందంగా ఈ భవనాల నిర్మాణం పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ వ వ్యవహరిస్తున్నారు. పాఠశాల నీటిని అక్రమంగా వినియోగించుకోవడంతో బాలికలకు నీటి ఎద్దడి ముప్పు తప్పేలా లేదు. వేసవి రాకముందే గ్రామంలో కొన్ని కాలనీలలో నీటి ఎద్దడి ఏర్పడిందని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు. కాంట్రాక్టర్ పాఠశాల నుండి అక్రమంగా విద్యుత్ వినియోగించుకుంటున్నప్పటికి ఇటు పాఠశాల యాజమాన్యం, అటు విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం పై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పాఠశాల నీటిని కాంట్రాక్టర్ అక్రమంగా వినియోగించుకుంటున్నా మండలస్థాయి అధికారుల కంటపడకపోవడం విచారకరం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ నీటి వినియోగం, విద్యుత్ చౌర్యంపై స్పందించి బాలికలను ప్రమాదాల నుండి కాపాడాల్సిన అవసరం ఎంతైనా వుంది.



# ఎక్సైజ్ శాఖలో.. వసూళ్ల గో(పా)ల..!



- ఏళ్ల తరబడి ఎక్సైజ్ శాఖలో భారీ తిష్ట
- కాసుల వేటలో సీనియర్
- నెల నెలా భారీ వసూళ్లు..
- ఎక్సైజ్ లో ఆగని అవినీతి
- గంజాయిపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ..?
- తప్పుల చిట్టా ఉన్నా.. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో జిల్లా యంత్రాంగం.?

**ఎమ్మిగనూరు, ప్రభాతవార్త :**

**ఎమ్మిగనూరులో ఎక్సైజ్ శాఖలో ఏళ్ల తరబడి తిష్ట వేసిన ఓ కానిస్టేబుల్ వసూళ్ల పర్వానికి తెర లేపారా..? ఎక్సైజ్ శాఖాధికారుల హెచ్చరికలకు భయపడి నిర్వాహకులే నేరుగా స్టేషన్ లో ఆ కానిస్టేబులుకు ఇచ్చి వెళ్తున్నారా..? జిల్లా యంత్రాంగం భయానికి గత కొద్ది రోజులు వసూళ్లు ఆపిన వీరు.. ఆ మొత్తాన్ని జాతర పేరిట తిరిగి రాబట్టుకుంటున్నారా..? ఆ శాఖలోని పరిణామాలు చూస్తుంటే.. అవుననే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఎక్సైజ్ శాఖలో వసూళ్ల గో(పా)లగా మారిందనే చర్చ జోరుగా నడుస్తుంది.**

ఇద్దరు అధికారులు ఆ సీనియర్ ఖాకీ చేతిలో కీలు బొమ్మగా మారి వసూళ్ల దండా తెరలేపినట్లు సమాచారం. ఈ వసూళ్ల ఖాకికి కూడ అధికారుల అండవండలు మెండుగా ఉండటంతో అంతా మా ఇష్టం అడిగేవారెవ్వరూ..? అన్నట్లు వ్యవహరిస్తు ఎక్సైజ్ శాఖకు అవినీతి మరక అంటుకుందని పలువురు విమర్శిస్తున్నారు. అంతే కాకుండా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో భారీ మొత్తంలో సివిల్ పోలీసులకు గంజాయి పట్టుబడింది. అయితే ఎక్సైజ్ శాఖ ఏంచేస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖలో వసూళ్ల దందాపై ప్రత్యేక కథనాల రూపంలో ఘోషి ఉంచినా.. నిమ్మకు నీరెత్తినట్లే మిన్నుకుండి పోయిన ఆ అధికారుల నిర్వాకానికి మళ్లీ బెల్టుదుకాణాలు తెరుచుకుంటున్నాయి. జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగానికి కించిత్తూ చలనం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.“

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైన్ షాపులు, బెల్టుషాపులు, డాబాల నుంచి ఎక్సైజ్ శాఖలో కొంతమంది సిబ్బంది వసూళ్ల దందా జోరందుకున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. గత కొన్ని నెలల క్రితం జిల్లా యంత్రాంగం హెచ్చరికలతో కొద్ది రోజుల పాటు వసూళ్ల దందాకు బ్రేక్ పడింది. వసూళ్ల కోసం ప్రత్యేకంగా ఎక్సైజ్ శాఖలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న ఓ ఖాకీని నియమించి నెలవారీగా భారీ మొత్తంలో జేబులో వేసుకుంటున్నట్లు సమాచారం. వైన్ షాపులు, బెల్టు షాపులు, బార్, డాబాల నిర్వాహకులను స్టేషన్కు రానివ్వకుండా అక్కడికే నేరుగా వెళ్లి ఆ ఖాకీ వసూళ్లు చేసుకొని వస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.

• వివరాలు 2లో

## పీజీఆర్ఎస్ అర్జీలు గడువులోపు పరిష్కరించాలి

**: పెండింగ్ లేకుండా నాణ్యమైన పరిష్కారాలురీ-ఓపెన్‌కు ఆస్కారం లేకుండా చర్యలు**



**కర్నూలు, జనవరి 19, ప్రభాతవార్త :**
పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువులోపు సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ - పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ అర్జీలు పెండింగ్ లేకుండా నాణ్యతతో పరిష్కరించాలని స్పష్టం చేశారు. అర్జీదారుల నుంచి రీ-ఓపెన్ అభ్యర్థనలు వచ్చే పరిస్థితి తలెత్తకుండా సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల పరిధిలో వచ్చిన అర్జీలను సమయపాలనతో పాటు నాణ్యతతో పరిష్కరించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎట్-టు-వ్యూలో అర్జీలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అర్జీదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్య మూలాన్ని గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే కోట్ల**

**బేతంచెర్ల, జనవరి 19, ప్రభాతవార్తః**



రాష్ట్రంలో పేదప్రజలను అన్నిరకాల ఆదుకుంటూ సంక్షేమ పథకాలను అమలుచేయడమే కూటమి ప్రభుత్వధ్యేయమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి సోమవారం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8 బాధిత కుటుంబాల వైద్యచిక్సిత నిమిత్తం ఖర్చుచేసిన మొత్తానికి గాను ముఖ్యమంత్రి సహాయనిధి కింద విడుదలైన రూ.7 లక్షల చెక్కులను టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్నలక్ష్మిలతో కలిసి అందజేయడం జరిగింది. ఎన్నో కుటుబాలు వైద్యఖర్చుల కోసం తమ స్తోమతకు మించి ఖర్చుచేయడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయన్నా ఉద్దేశంతో వారిని అదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయూత అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాది భాస్కర్‌రెడ్డి, ఎరుకలి చెరువు శివ, భీమేశ్వర్‌రెడ్డి, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, కౌన్సిలర్ రామాంజనేయులు, రామనాథం పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు.. నష్టపరిహారం చెల్లించాలి

**కర్నూలు అర్బన్ జనవరి 19 ప్రభాతవార్త:**
“ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక“ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ను కలిసిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని ర్నాభూపాల్ రెడ్డిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం, బ్రాహ్మణ పల్లె, తిప్పాయ పల్లె, మరియు శకునాల గ్రామాల పరిధిలో ఉన్న రిలయన్స్ బేవరేజెస్ క్యాంప కోలా కంపెనీ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం



చెల్లించాలని, పొలాలు ఇచ్చిన రైతుల కుటుంబాలలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, స్థానికులకు ఇండస్ట్రియల్ ప్రకారం ఉపాధి అవకాశాలు కల్పించాలి. అలాగే కాల్వ మరియు హుసేనాపురం ప్రజలకు ఇచ్చిన ఇల్ల స్థలలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రోడ్లు వేస్తున్నారు. వారికి ముందు నష్టపరిహారం చెల్లించాలని, రైతులకు పొలాలకు వెళ్లే దారిని ఏర్పాటు చేయాలని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో ఓర్వకల్లు మండల మరియు గ్రామ నాయకులతో కలిసి వీటిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అర్జీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల మరియు గ్రామ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## రీ ఓపన్ అయిన దరఖాస్తులపై.. ప్రత్యేక దృష్టి పెట్టండి

**: పిజిఅర్‌యస్‌లో 138 అర్జిలు**

**నంద్యాల, జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి :**
ంప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పిజిఅర్‌యస్ ద్వారా స్వీకిరించిన దరఖాస్తులను నాణ్యతతో వేగవంతముంగా మరి ముఖ్యంగా రీ ఓపన్ అయిన అర్జిలను ప్రత్యేకంగా చూడాలని కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. సోమవారము పిజిఅర్‌యస్ హాల్లో కలెక్టరు అద్యక్షతన పిర్యాదులను స్వీకరించారు. ఇందులో 138 దరాఖాస్తులు అందాయని అమె చెప్పారు. ప్రజా సమస్యల పరిస్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి దరాఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి సమయపాలనతో పరిస్కారించాలని సూచించారు. ముఖ్యంగా రీ ఓపన్ అయిన 250 దరఖాస్తులను అత్యంత ప్రాదాన్యతతో



పరిశీలించి వెంటనే క్లియర్ చేయాలని సంబందిత అర్డిఓలు తహాశీలుదారులను అదేశించారు. ఇంకా చూసుకోని దరఖాస్తులతో పాటు బియాండ్ ఎస్ఎల్ఎ లో ఉన్న 3017దరఖాస్తులను త్వరితగతిన పరిస్కరించాలని అదేశించారు. అలాగే పెండింగులో ఉన్న సివిల్ సప్లైయ్ ఎపిఎస్పిడిసియల్ ఫారెస్టు పంచాయతీ తదితర శాఖల్లో అడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. పిజిఅర్‌యస్ లో వచ్చిన కొన్ని దరఖాస్తులు గడివేముల మండలం బుజనూరుగ్రామానిక చెందిన పి వెంకటరామిరెడ్డి సర్వే నెంబరు 463లో 6.50 ఎకరాలు భూమి ఉన్నదని సదరు భూమిని జెయస్‌డబ్యుసిమెంటు కంపెనీ వారు అక్రిమించుకుని మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాఇందుకు సంబందించి ఎలాంటి పరిహారము అందించ లేదని తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పిర్యాదు చేశారు. పాములపాడు మండలంల వేంపెంట గ్రామానికి చెందిన బోయ రమణయ్య తనకు వృద్యాప్యపించను మంజూరు చేయాలని అర్జి ఇచ్చారు

## ఏపీకే ఫైల్ తో.. ఫోన్ హ్యాక్..!

**: గుర్తుతెలియని లింకులు, డాక్యుమెంట్లు, ఓపెన్ చేయవద్దు**
**: ఫోన్ హ్యాక్ అనుమానం వస్తే వెంటనే ఫ్లైట్ మోడ్‌లో ఉంచాలి**
**: సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచన**



**కర్నూలు, జనవరి 19, ప్రభాతవార్త :**
ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని డిఐజి, జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులు, డాక్యుమెంట్లు, ముఖ్యంగా ఏపీకే ఫైళ్లను ఎవరూ కూడా క్లిక్ చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు. ఏపీకే ఫైళ్ల ద్వారా మొబైల్ ఫోన్లను హ్యాక్ చేసి, వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, ఫోటోలు, డాక్యుమెంట్లను దొంగిలిస్తూ ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని చెప్పారు. ఏపీకే ఫైల్‌ను యాప్‌గా ఇన్‌స్టాల్ చేసిన వెంటనే ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ఫోన్ హ్యాక్ అయినట్లు అనుమానం వచ్చిన వెంటనే మొబైల్‌ను ఫ్లైట్ మోడ్‌లో ఉంచి సమీప సైబర్ ల్యాబ్ పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఆలస్యం చేస్తే వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, బ్యాంకింగ్ యాప్‌లు కూడా హ్యాక్ అయ్యే అవకాశం ఉందన్నారు.
నిందితులు వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా లింక్ పంపుతారు. డెలివరీ బాయ్, రీఫండ్ లింక్, డిజిటల్ కేవైసీ, ఎస్‌బీఐ రివార్డ్స్ అప్డేట్, ఫ్రీ గిఫ్ట్, అర్జెంట్ డాక్యుమెంట్, ఈచలాన్, పీఎం కిసాన్ వంటి పేర్లతో వినియోగదారులను ఆకర్షిస్తారు. ఆ లింక్ ద్వారా ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ అయి, యాప్‌గా ఇన్‌స్టాల్ చేయించుకుంటారు. అనుమతులు ఇచ్చిన తర్వాత ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, డెబిట్/క్రెడిట్ కార్డ్ సమాచారం నేరగాళ్లకు చేరుతుంది. కొన్ని సందర్భాల్లో యుపీఐ యాప్‌లను నేరుగా యాక్సెస్ చేసి ఖాతాల్లోని డబ్బును దోచుకుంటారు.

• వివరాలు 2లో

### నాలుగవ పట్టణ..
## పోలీస్ స్టేషన్ వద్ద.. ఉద్రిక్తత

**కట్నం వేధింపులే కూతురు మృతికి కారణం - తల్లిదండ్రుల ఆరోపణ**





**కర్నూలు అర్బన్ జనవరి 19 ప్రభాతవార్త :**
కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ కూతురిని భర్త కుటుంబ సభ్యులు మెట్లపై నుంచి తోసి హత్య చేశారని ఆరోపిస్తూ నంద్యాల జిల్లాకు చెందిన శ్రీదేవి, ఆంజనేయులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. నంద్యాల టౌన్‌కు చెందిన శ్రీదేవి, ఆంజనేయులు తమ కూతురు హరిత (28)కు ఐదు సంవత్సరాల క్రితం కల్లూరు మండలం శేషాద్రి నగర్‌కు చెందిన ప్రభాకర్ రెడ్డి కుమారుడు సిద్ధార్థ రెడ్డితో ఘనంగా వివాహం జరిపించామని తెలిపారు. అయితే పెళ్లయిన మొదటి నుంచే భర్త, అత్తమామలు, నుంచి వేధింపులు ఎదురయ్యాయని ఆరోపించారు. మధ్యలో అదనపు కట్నం డిమాండ్ చేయడంతో డబ్బులు సర్దుబాటు చేస్తూ ఇచ్చామని, పిల్లలు పుట్టలేదనే కారణంతో మానసికంగా, శారీరకంగా వేధించారని వాపోయారు. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించామని, ప్రస్తుతం హరితకు ఏడు నెలల పాప ఉన్నప్పటికీ వేధింపులు ఆగలేదన్నారు. మూడు రోజుల క్రితం ఇంటి మిద్దెపై నుంచి మెట్ల మధ్యలోకి తోసి హరితను హత్య చేశారని ఆమె తల్లి శ్రీదేవి మీడియాకు కన్నీటితో తెలిపారు. అయితే ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయకుండా తమపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. రెండు రోజులుగా హరిత మృతదేహం ఆసుపత్రిలోనే ఉండిపోయి కుళ్లిపోతున్నా ఎటువంటి స్పందన లేదని వాపోయారు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన జరగడంతో బళ్లారి చౌరస్తా నుంచి రేడియో స్టేషన్ వరకు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దాదాపు గంటపాటు ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం



అందుకున్న ఫోర్త్ టౌన్ సీఐ విక్రమసింహ సంఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఫిర్యాదు స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఐ విక్రమసింహ మాట్లాడుతూ, ఘటనపై కేసు నమోదు చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకుని, చట్టప్రకారం అరెస్టు చేసి శిక్ష పడేలా చేస్తామని మృతురాలి బంధువులకు హామీ ఇచ్చారు.

## చట్టబద్ధ విచారణతో.. బాధితులకు న్యాయం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 93 ఫిర్యాదులు స్వీకరణ**

**కర్నూలు, జనవరి 19, ప్రభాతవార్త :**
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి, ఫిర్యాదిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 93 ఫిర్యాదులు అందాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన అన్ని ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



## ఎఫ్.సి.ఐ ఉద్యోగులతో సమావేశమైన ఎంపీ బస్తిపాటి

**కర్నూలు జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి :**
భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయం కర్నూలు లోనే ఉంటుందని ఎక్కడికి తరలిపోదని ఎంపీ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ పార్లమెంటరీ స్థాండింగ్ కమిటీ సభ్యుడు బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు...నగరంలోని ఎఫ్. సి.ఐ కార్యాలయంలో ఆ సంస్థ ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు... ఈ సందర్భంగా ఉద్యోగులు పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు...అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ కర్నూలు లో ఉండే ఎఫ్.సి.ఐ డివిజనల్ కార్యాలయాన్ని వివిధ కారణాలు చూపి అనంతపురం కి తరలించే ప్రయత్నం చేసారని , అయితే డివిజనల్ కార్యాలయం కర్నూలు లోనే ఉండాలని ఇటీవల చెన్నై లో జరిగిన వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ పార్లమెంటరీ స్థాండింగ్ కమిటీ సమావేశంలో కోరానని, అందుకు గాను కర్నూలు లోనే కార్యాలయం ఉండేలా కమిటీ తీర్మానించిందన్నారు.. ఇక కార్యాలయానికి సొంత



భవనం ఏర్పాటుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు... ఈ కార్యక్రమంలో ఎఫ్.సి.ఐ డివిజనల్ మేనేజర్ అవతార్ సింగ్, మేనేజర్లు మధు బాబు, సత్య రాజు , వేదమిత్ర, మీనాక్షి మరియు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు...

# దేవుడే మనిషిగా అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడంటాం..!



**కర్నూలు విద్య, జనవరి 19, ప్రభాతవార్త:** దేవుడే మనిషిగా అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాం. అలాంటి భగవంతుడే వేమన అని ఆయనను అందరు దైవంగా గుర్తించాలని వేమన పద్యాలలో భగవద్గీత జ్ఞానమే ఉందని త్రైతసిద్ధాంత ప్రభోదసేవా సమితి ఇందూ జ్ఞాన కమిటీ వారు పేర్కొన్నారు. సోమవారం త్రైత సిద్ధాంత ప్రభోధసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కల్లూరు కమిటీ ఆధ్వర్యంలో శ్రీవేమన భగవాన్ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉదయం పూజా కార్య క్రమానికి మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రేణుకమ్మ, ఎస్వీ సుబ్బారెడ్డి, విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డిలు పాల్గొని కాయకర్పూరం సమర్పించి పూజించారు. ఈకార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోధసేవా సమితి కర్నూలు కమిటీ అధ్యక్షులు, సభ్యులు పురుషోత్తం, నాగయ్య,గంగాధర్, అనిల్, సుధాకర్, శివ, ఓబులేసు, నాగసుంకన్న, చైతన్య, ఆశోక్, హర్షవర్ధన్, ఈశ్వరయ్య, వేణు, అక్షిత్, అవినాష్, లత, కళ్యాణ్, రాఘవన్ పాల్గొన్నారు.

## లాంగిట్యూడ్ అంతర్జాతీయ గుర్తింపు

**కర్నూలు, జనవరి 19 ప్రభాతవార్త :** తన సాటిలేని నాణ్యతలో అంతర్జాతీయంగా గుర్తింపు, ప్రతిష్టాత్మకమైన ప్రశంసలు లాంగిట్యూడ్ 77 పొందడం పట్ల మహేష్ పాటిల్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్లో ప్రత్యేక ప్రారంభోత్సవం ద్వారా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఇండియన్ సింగిల్ మాల్ట్ హైదరాబాద్ యొక్క సుసంపన్న మైన సాంస్కృతిక హెరిటేజ్ ను సంబరం చేస్తుందని విస్కీ నిపుణుడు జిమ్ ముర్రే గుర్తు చేశారు. ఇందులో దేశ కళాపనితనం, నైపుణ్యం, అర్హత కలిగిన విజ్ఞలను అందిస్తోందని చెప్పారు. ప్యాలెస్ లో విడుదల సంబరంలో భాగంగా వాస్తవమైన, సమకాలీన దేశపు విలాసం సాటిలేని అనుభవాన్ని అతిథులకు అందిస్తుందని అన్నారు. లండన్ స్పిరిట్స్ పోటీలో బంగారు పథకం, మొండే సెలక్షన్, ఇతర పోటీల్లో కాంస్య పథకం ఉందన్నారు. లాంగిట్యూడ్ 77 నిర్వచించే విలక్షణమైన మృదుత్వం, సంక్లిష్ట తలను సృష్టిస్తుందని అన్నారు. తన విస్తరణలో భాగంగానే ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందని వెల్లడించారు. దేశంలోని ముఖ్య ప్రాంతాలైన గోవా, మహారాష్ట్ర, కర్ణాటక లతో పాటు పలు ప్రాంతాల్లో పన్ను రహితంగా తన వ్యాపారాన్ని కొనసాగిస్తుందని అన్నారు. విస్కీ అభిమానించే వారి కోసం కొత్త ప్రమాణం నెలకొల్పుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పులికనుమ ప్రాజెక్ట్ నుండి ఎల్.ఎల్.సి కాలువకు సాగునీరు విడుదల చేయాలి



**పెద్దకడబూరు, జనవరి 19, ప్రభాతవార్త :** పులికనుమ ప్రాజెక్టు నుండి ఎల్ ఎల్ సి కాలువ మార్చి 31 వరకు సాగునీరు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి ఈడిగ తిక్కన్న రైతు సంఘం మండల కార్యదర్శి చిన్నతుంబలం హనుమంతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యు శ్రీనివాసులు ఉన్నతాధికారులను కోరారు సోమవారం సాగునీటి విషయమై డిప్యూటీ తాసిల్దార్ కు రైతుల తరపున వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వేసుకున్న పంటలు వివిధ దశలో ఉన్నాయని పూర్తిస్థాయిలో పంటలు చేతికి వచ్చేవరకు పులికనుమ ప్రాజెక్టు ద్వారా సాగునీటి అందించాలని కోరారు అలాగే ఖరీఫ్ సీజన్లో అధిక వర్షపాతం వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని అలాగే ఉల్లి రైతులకు న్యాయం చేయాలని కోరారు ప్రభుత్వం అందించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పులను సరిచేసి మరోసారి రైతులకు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## రుద్రవరం ఎస్ఐని కలిసిన జేపీసీ నాయకులు



**రుద్రవరం, జనవరి 19, ప్రభాతవార్త:** రుద్రవరం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జయప్పను నియోజకవర్గ జేఏసీ నాయకులు సోమవారం సన్మానించారు. ఈసందర్భంగా జేఏసి నాయకులు ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాషా మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజల సంక్షేమం కోసం శాంతిభద్రతల కోసం కృషిచేసి మీవంతుగా ప్రజలకు సహాయ సహకారాలను అందించాలని ఆకాంక్షించాలన్నారు. ఈయన వెంట మాలమహానాడు జిల్లా ఇంచార్జీ చంద్రశేఖర్, నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ చక్రవర్తి, మాలమహానాడు నాయకులు లక్ష్మయ్య, నంద్యాల జిల్లా రజక సంఘం ఉపాధ్యకుడు అమదాల రమణ, వెల్దర్ ఓబులేసు, ఆళ్లగడ్డ తాలుక రజకం సంఘం నాయకులు శ్రీనివాసులు, పలు ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

## ప్రతిరైతు ఈపంట నమోదును తప్పక చేయించుకోవాలి



**రుద్రవరం, జనవరి 19, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లోని ప్రతిరైతు ఈపంట నమోదును తప్పక చేయించుకోవాలని వ్యవసాయ అధికారి సుమతి అన్నారు. ఈసందర్భంగా సోమవారం ఆమె ఈపంట నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలో రబీ పంట కాలానికి సంబంధించి ఇప్పటి వరకు 26,500 ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 3500 ఎకరాలు మాత్రమే ఈపంట నమోదు చేసుకున్నారని మిగిలిన రైతులు త్వరపడి ఈపంట నమోదుచేసుకోవాలన్నారు. మండలంలో 14 రైతు సేవా కేంద్రాల్లో ప్రతిరైతు తప్పనిసరిగా తమ సిబ్బందిని సంప్రదిం చాలన్నారు. అంతేకాకుండా ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బందిని కలిసి ఏపీఏఐఎంఎస్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సెల్‌ఫోన్ ద్వారానే ఈ పంట నమోదు, మార్కెట్ వివరాలు, వాతావరణ సూచనలు వివరాలు రైతులే స్వయంగా చూసుకోవచ్చన్నారు. మండలంలో 11,074 మంది రైతులు పిఎం కిసాన్ లబ్దిదారులున్నారు. ఇందులో ఇప్పటి వరకు 8,536 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. 2838 మంది ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతులు ఉన్నారన్నారు. వీరు కూడ రైతుసేవా కేంద్ర సిబ్బందిని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ లాంటి పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె సూచించారు. విస్తరణాధికారులు రాజు, ఫహిమా తబస్సుం. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు, వాసవీ, భవానిలు పాల్గొన్నారు.

## ఈనెల 23న కోఆర్డినేషన్ సమావేశం

**మహానంది, జనవరి 19, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహోత్సవాలపై మొదటి సమావేశాన్ని ఈనెల 23న ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. సమావేశంలో శివరాత్రి ఏర్పాట్లపై చర్చించనున్నారు. ఈసమావేశం అనంతరం మరికొన్ని రోజులకు మహనందిలో నంద్యాల ఆర్డీవో ఆధ్వర్యంలో మరో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏర్పాట్లు పునఃపరిశీలించనున్నట్లు తెలుస్తుంది.

## ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు



**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాకవి సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ అదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళ్ల అర్పించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ వేమన తన పద్యాల ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి మానవతా విలువలను చాటిచెప్పారని కొనియాడారు. సామాన్యులకు అర్థమయ్యే విధంగా సరళమైన భాషలో గంభీరమైన జీవిత సత్యాలను బోధించిన గొప్ప దార్శనికుడని సమాజంలోని మూఢాచారాల నిర్మూలనకు కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్తగా వేమనగారని గుర్తుచేశారు. సాయుధ బలగాల డిఎస్పీ శ్రీనివాసులు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు మంజునాథ్, ఆర్ఎస్ఐ హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని యోగి వేమనకు నివాళ్ల అర్పించారు.

## హౌసింగ్ లబ్ధిదారులకు ఎలక్ట్రికల్, శానిటేషన్ పరికరాలు పంపిణీ



**పత్తికొండ రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :** పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ హౌసింగ్ లబ్ధిదారులకు గ్రామ టిడిపి అధ్యక్షులు బత్తిన రాజశేఖర్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణానికి సంబంధించిన ఎలక్ట్రిక్ పరికరాలు, శానిటేషన్ పరికరాలైన టాయిలెట్ డోర్స్, ప్లంబింగ్ పైపులు పంపిణీ చేశారు. టిడిపి గ్రామ అధ్యక్షులు బత్తిన రాజశేఖర్ మాట్లాడుతూ గృహాలు నిర్మించుకోలేని పేద ప్రజలకు చంద్రబాబు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదలు గృహాలు నిర్మించుకొని సొంత ఇంటిలో నివాసం ఉండేందుకు కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు శ్యాం కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడుస్తున్నాయనీ,ఎమ్మెల్యేకు ప్రజలు రుణపడి ఉన్నారని ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది భార్గవి,సువర్ణ, టిడిపి నాయకులు రఘు శేఖర్, శ్రీనివాసులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్ల రాజకీయం చేయలేదు

**- బుగ్గన హయాంలో 90 శాతం పూర్తిచేసిన పనులను ఎమ్మెల్యే అయిన వినియోగంలోకి తేలేదు**
**- మూడేళ్ళల్లో ఎంత అభివృద్ధి చేస్తారో చుస్తాం - నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి**



**బేతంచెర్ల, జనవరి 19, ప్రభాతవార్త:** నగర పంచాయితీ పరిధిలో వీధిలైట్లు పడలేదని తన దృష్టికితెచ్చిన విషయాన్ని అధికారులకు చెప్పడం తప్ప తాను ఏమి వీధి లైట్ల రాజ కీయం చేయడం లేదని మా నాయకుడు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి 90 శాతం పూర్తిచేసిన ప్రాజెక్టులను రెండేళ్ల గడిచినా వినియోగంలోకి తీసుకురాలేని మీరా విమర్శలు చేసేదని టీడీపీ నాయకులపై నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి మండిపడ్డారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నందు ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబురెడ్డి, మైనార్టీ నాయకులు ముర్తుజావలి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేష్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మురళీకృష్ణ, ఖాజా వుశేన్, సిహెచ్ లక్ష్మీరెడ్డి ఇతర నాయకులతో కలిసి ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తమ నాయకులతో కలిసి హనుమాన్ నగర్ పాఠశాలలో పుస్తకాలు పంపిణి చేసేందుకు వెళ్లిన సమయంలో సంజీవనగర్‌లో వీధిలైట్లు లేవన్న విషయానని తనదృష్టికి తీసుకురావడం జరిగిందని దానిపై కమిషనర్, ఏఈలకు వీధిలైట్లు వేయాలని అదేశించడం జరిగిందన్నారు. తాను నగర పంచాయితీ చైర్మన్‌గా ఉన్నప్పుడు అధికారులందరు తమవారేనన్న విషయాన్ని గుర్తించాలన్నారు. పనిచేయమని అదేశించిన అధికారులను టీడీపీ నాయకులు వెనకేసుకోస్తే అనుమానం వ్యక్తం చేయాల్సి వస్తోందన్నారు. మా నాయకుడు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి 90 శాతం పూర్తిచేసిన వాల్మీకి కమ్యూనిటీహాల్, ఎంఎస్ఎంఈ వంటి వాటిని రెండేళ్ల గడిచినా వినియోగంలోకి తీసుకురాకపోగ విమర్శలు చేయడమేమిటన్నారు. రాబోయే మూడేళ్ళల్లో మా నాయకుడితో పోటీపడి అభివృద్ధిచేసే సత్తా వుందేమో నిరూపించండని ఆయన అన్నారు. ఇప్పటికైనా విమర్శలు పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టిపెట్టాలని హితవు పలికారు.

## విషాదం నుంచి విజయం వైపు

**- కలెక్టర్ సహాయంతో చదువులో ముందుకెళ్తున్న లక్ష్మీప్రసన్న**

**చాగలమర్రి, జనవరి 19, ప్రభాతవార్త :** చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి లక్ష్మీ ప్రసన్న కుటుంబం 2024లో మట్టిమిద్దె కూలి కుటుంబం చనిపోవడంతో ఘోర విషాదాన్ని నెలకొంది. ఈసంఘటనలో ఆమె తన కుటుంబాన్ని సర్వం కోల్పోయి దీనస్థితిలో ఉన్న లక్ష్మీ ప్రసన్నకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చిన్నవంగ లిగ్రామానికి చేరుకొని ఆమెను ఓదార్చి అధైర్యపడవద్దు నీ చదువుల ఖర్చుల బాధ్యత అని హామిఇచ్చారు. ఈ మాట నిలబెట్టుకుంటూ సోమవారం లక్ష్మీ ప్రసన్న ఇంటర్మీడియేట్ చదువుకు సంబంధించిన చెక్కును అందజేశారు. ప్రస్తుతం లక్ష్మీ ప్రసన్న నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చుదువుతున్నారు. ఈసహాయానికి జిల్లా కలెక్టర్‌కు, జేసి వేమిరెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి, చిన్నవంగలి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పీజీఆర్ఎస్ ఆర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణి



**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చిన ఆర్జీదారులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటి ప్రసిడెంట్ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రతిసోమవారం లాగే పీజీఆర్ఎస్ లబ్దిదారులకు దాదాపు 500 మందికి ఓంకార కాశినాయన అన్నసత్రం వారి సహకారంతో అన్న ప్రసాద పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.

## సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన విద్యార్థినికి అభినందన



**ఆళ్లగడ్డ, జనవరి 19, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలలో బిఎస్సీ ఎంపిసి ఎస్ చదివిన విద్యార్థిని తలారి విక్టోరియా ఈనెల 15న విడుదల చేసిన ఫలితాల్లో సిఐఎస్ఎఫ్ ఉద్యోగానికి సెలెక్టు కావడం పట్ల సోమవారం అనంత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అనంత రామసుబ్బారెడ్డి ఆమెను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థిని విద్యా ర్థులకు 18 మందికి టీచర్ ఉద్యోగాలు, ఐదు మంది పోలీస్ ఉద్యోగాలు మా విద్యార్థులు సాధించడం హర్షణీయం అన్నారు. అనంత డిగ్రీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ కొల్లం నరసింహ, శంకరాచారి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నేలబెలుంలో ప్రత్యేక పూజలు



**కొలిమిగుండ్ల, జనవరి 19, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న నేలబెలుంలో భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి వారికి భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం సందర్భంగా భక్తులు నంద్యాల, కడప, అనంతపురం జిల్లాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి నేలబెలుం మల్లేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు రవిస్వామి భక్తులచే మల్లేశ్వరస్వామికి అభిషేకాలు పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు.

## గోపుర నిర్మాణంలో శివస్వాములు



**హొళగుంద, జనవరి 19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని స్థానిక ఆదోని ప్రధాన రహదారి వద్ద ఉన్న సోమేశ్వర ఆలయానికి గోపురం లేనందు వల్ల శివ స్వాములు భక్తులు కలిసి గోపురం నిర్మాణానికి పూనుకున్నారు. శివస్వాములు, భక్తులు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సోమేశ్వరాలయంలో ప్రతి ఏడాది శివస్వాములు మాల ధరిస్తారని, అయితే అలాంటి పుణ్య స్థానంలో ఆలయానికి గుడి గోపురం లేదని, దీంతో గుడికి గోపురాన్ని నిర్మించి ఆలయానికి నూతన రంగులు తీర్చిదిద్ది ఆలయానికి కొత్త హంగులతో నిర్మించాలన్న భావనతో భక్తులు శివస్వాములు కలిసి సొంతంగానే తాము కూడా పనుల్లో భాగస్వాములుగా ఉండి తలో చేయి వేసి గోపురం నిర్మాణానికి తమవంతుగా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. సుమారు 40 మంది శివస్వాములు, భక్తాదులు కలిసి గోపురం నిర్మాణ పనుల్లో పాలు పంచుకున్నారు. గోపురం నిర్మాణం కోసం సుమారు రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షలు ఖర్చు రావొచ్చని వారు అంచనా వేశారు. శివమాల ధరించిన శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

**ఆదోనిలీగల్, జనవరి 19, ప్రభాతవార్త;** వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక శ్రీ నగరేశ్వరస్వామి ఆలయంలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ అమ్మవారికి పంచామృతాభిషేకం, అర్చనలు, గజలక్ష్మి అలంకారంలో నైవేద్యం, మహా మంగళహారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేగాకుండా భక్తులు కనకదార స్తోత్రం 9 సార్లు, శ్రీ మహలక్ష్మి సహస్ర నామం, శ్రీ లక్ష్మి అష్టోత్తరం 125 మంది మహిళా భక్తులు పారాయణం చేశారు. అదేవిధంగా ఉత్సవమూర్తి అయిన వాసవీమాతకు గజలక్ష్మి అలంకారం చేసి ప్రత్యేక పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహర్‌రావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు టి.జి.రాంప్రసాద్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు

## ఎక్సైజ్ శాఖలో.. వసూళ్ల గో(పా)ల..!

(మొదటి పేజీ తరువాయి ) : ఒక్కో దుకాణం నుంచి నెలవారీగా భారీ మొత్తంలో వసూళ్లు చేసి ఎక్సైజ్ శాఖలో ఇద్దరు అధికారులకు ముట్టచెబుతున్నట్లు సమాచారం. బెల్టుషాపులు, దాబాల్లో మద్యం సేవిస్తున్న సంఘటనలపై ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు ఆరోపిన న్నారు. ఎవరైనా ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ శాఖాధికారి మేము ఎక్కడా కూడా లంచం తీసుకోవడం లేదు.. మా వాహనాలకు డీజిల్కు కూడ డబ్బులు లేవు.. కరెంట్ బిల్లు కూడ చాల్లించలేదు.. మేము ఏం చేయాలి.. అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఇలా వీటితో పాటు అక్రమంగా నిర్వహించే ఇతర దందాలకు సహకరిస్తున్నారన్న ఆం పణలు లేకపోలేదు. ఎందకంటే ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో భారీగా ఎమ్మిగనూరు గ్రామీణ పోలీస్ స్టేషన్ అధికారులకు గంజాయి పట్టుబడింది. మరి ఇంత పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడినా ..మరి ఎక్సైజ్ శాఖాధికారులు ఎందుకు గంజాయి పట్టుకోలేకపోయారన్న అనుమానాలు వారిపై వ్యక్తం అవుతున్నాయి.. దీంతో ఎక్సైజ్ శాఖ పనితీరుపై ప్రజలు విసుగు చెందుతూ ఎక్సైజ్ శాఖ దృష్టి కేవలం వసూళ్ల పైనే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నాకింత.. నీకింత..? :** ఏళ్ల తరబడి తిష్ట వేసిన ఓ ఖాకీ వసూళ్లు చేసిన డబ్బుల్లో ఇద్దరు అధికారులు నాకింత.. నీకింత అని ఇద్దరు అధికారులు పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. వైన్షపుల నుంచి, బెల్టుషాప లు, బాడాల నుంచి, బార్ నుంచి నెలవారీగా వసూలు చేస్తున్న డబ్బుల్లో మూడు స్థాయిల్లో ఉండే ఓ సీనియర్ ఖాకీకి పంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖలోనే చర్చ జరుగుతోంది. స్టేషన్ ఖర పప్పులు అంటూ ప్రభుత్వం వేలాధి రూపాయలు అందచేస్తుందంటా..? మరి ఆ డబ్బులు ఏవరి జేబుల్లోకి వెళ్లుతున్నాయో..? అర్థం కావడం లేదని ఆ శాఖలో కొంది స్థాయి సిబ్బంది. చర్చించుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం ఓ మద్యం దుకాణం నుంచి బెల్టుదుకాణంకు మద్యం బైక్ పై తీసుకెళ్లుతున్న వారిని ఎక్సైజ్ శాఖ అధికారి వారిని పట్టుకుని విచారించి వారిని స్టేషన్కు రావలని పిలిచి వారితో భారీ మొత్తంలో పై స్థాయి అధికారికి తెలియకుండా గుట్టుచప్పుడుగా వసూళ్ల చేసుకొని ఏలాంటి కేసు నమోదు చెయ్యకుండా పంపినట్లు సమాచారం. ఇలా ఇద్దరి అధికారులు వసూళ్ల ఆగడాలు మితిమీరాయనే విమర్శలున్నాయి. జిల్లా అధికారుల వద్ద తప్పుల చిట్టా ఉన్నా.. కానీ, ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు సమాచాం దీనంతటికి కారణం ఎక్సైజ్ శాఖాధికారికి రాజకీయ అండదండలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆయనకు అనారోగ్యం.. ఈయనకు కాసుల వర్షం..!** ఎమ్మిగనూరు ఎక్సైజ్ శాఖలో పైస్థాయి అధికారికి గత కొన్ని నెలల క్రితం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం. దీంతో ఎక్సైజ్ స్టేషన్ బాధ్యతలు కింది స్థాయి. అధికారికి అప్పగించాడనే ఆరోపణలు ఉన్నాయి. అయితే పైస్థాయి అధికారి అనారోగ్యాన్ని ఆసరా చేసుకొని కింది స్థాయి అధికారి ఓ సీనియర్ ఖాకిని నియమించుకొని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎన్ని బెల్లుషాపులు, దాబాలు, బార్, మద్యం దుకాణాలు, కల్లుదుకాణాలు ఉన్నాయన్న సమాచారం సేకరించి వారితో పైస్థాయి అధికారి పేరు చెప్పి ఈ సీనియర్ ఖాకీ నెల నెలా భారీ మొత్తంలో వసూళ్లు చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పైస్థాయి అధికారి ఎప్పుడు వస్తాడో.. ఎప్పుడు వెళ్తాడో.. తెలియక ఆ ఇద్దరు వసూళ్ల పర్వానికి తెరలేపే నట్లు సమాచారం. ఎవరైనా ఈ కింది స్థాయి అధికారికి వివరణ కోసం ఫోన్ చేసినా ఎత్తేది లేదంటా..? నేరుగా వెళ్లి అడిగితే నాకు సంబంధం లేదు అంతా మా పై స్థాయి అధికారే అంటూ కుంటి సాకులు చెప్పి చేతులు దులుపుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం స్పందించి ఎమ్మిగనూరు ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న వసూళ్ల దందాకు అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు. మరి జిల్లా జిల్లా యంత్రాంగం స్పందిస్తుందో..? లేదో.? వేచి చూడాల్సిందే మరి.

## ఏపీకే ఫైల్ తో.. ఫోన్ హ్యాక్..!

(మొదటి పేజీ తరువాయి ) : ఫోన్ కెమెరా, మైక్ ద్వారా వ్యక్తిగత వీడియోలు, ఆడియోలు సేకరించి బ్లాక్‌మెయిల్‌కు కూడా ప్రయత్నిస్తున్నారు. అంగవైకల్యం ఉన్నవారు, వృద్ధులు, ఆన్‌లైన్ షాపింగ్ వినియోగదారులు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు ప్రధాన లక్ష్యంగా మారుతున్నారని తెలిపారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు: గుర్తుతెలియని లింకులు, డాక్యుమెంట్లు, ఏపీకే ఫైళ్లను ఓపెన్ చేయవద్దు. ఫోన్‌లోని యాప్‌లకు ఇచ్చే అనుమతులను తరచుగా పరిశీలించాలి. బ్యాంక్ ఖాతా, యుపీఐ, కార్డ్ వివరాలను ఎవరికీ చెప్పకూడదు. అనుమానాస్పద యాప్ ఇన్‌స్టాల్ అయితే వెంటనే అన్‌ఇన్‌స్టాల్ చేయాలి. మొబైల్‌ను రీసెట్ చేసి నమ్మకమైన యాప్‌లను మాత్రమే ఇన్‌స్టాల్ చేయాలి. యాంటీ వైరస్ లేదా యాంటీ మాల్వేర్ యాప్‌లు ఉపయోగించాలి. బ్యాంకింగ్ యాప్‌లలో బయోమెట్రిక్ భద్రత వినియోగించాలి. మోసానికి గురైతే తీసుకోవాల్సిన చర్యలు: తక్షణమే 1930 నంబర్‌కు కాల్ చేయాలి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. సమీప పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వక ఫిర్యాదు ఇవ్వాలి. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ప్రజలకు డిఐజి సూచించారు.

## కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల వేదిక..



**కర్నూలు సిటీ, జనవరి 19, ప్రభాతవార్త :** జాతీయ స్థాయిఏకపాత్రాభినయం పోటీలు పౌరాణిక సాంఘిక పాత్రలను నందమూరి తారక రామారావు వర్ధంతి స్మారక పోటీలు.. టి జి వి కళా క్షేత్రంలో సి.క్యాంప్ కర్నూలు లో నిర్వహించారు. అధ్యక్షులు పి. హనుమంతరావు చౌదరి, ప్రధాన కార్యదర్శి వి.వి రమణ ఆచారి, సమన్వయ కర్త డా. బైలుప్పల షఫీయుల్లా కోశాధికారి డి. పుల్లయ్య.. గారి అధ్వర్యంలో పత్తి ఓబులయ్య, చంద్ర శేఖర్ కల్కుర... ప్రముఖుల చేతుల మీదుగా అల్లూరు పాఠశాలలో ఎస్ జీటీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న డి.హసీనా బి నాటి నేటి రుద్రమదేవి అనే చక్కటి ఏకపాత్రాభినయంతో అందరి మన్ననలు పొంది ప్రశంశ పత్రాన్ని సత్కారాన్ని అందుకున్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామివారికి పదివేలు విరాళం



**బనగానపల్లె, జనవరి 19, ప్రభాతవార్త :** మండలంలోని యాగంటి ఎర్రమల కొండల్లో వెలసిన ఉమామహేశ్వర దేవస్థానం నందు విజయ వాడకు చెందిన శ్రీ జి శ్రీనివాసరావు శ్రీదేవిలు శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానమునకు పదివేల 116 రూపాయలు విరాళంను ఆలయ ఈవో పాండురంగారెడ్డి చైర్మన్ బండి మోళేశ్వర రెడ్డిలకు అందజేశారు దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జ్ఞాపకను తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ సత్యనారాయణ శర్మ రాఘవేంద్ర శర్మ దేవేంద్ర శర్మ ప్రవీణ్ శర్మ ప్రవీణ్ శర్మ ఆలయ సిబ్బంది రమేష్ బాబు ప్రసాద్ పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు



**పగిడ్యాల, జనవరి 19, ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజాసమస్యల పరిష్కార వేదిక సందర్భంగా సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఏటియం పెరటితోటలలో రసాయనరహిత కూరగాయాలు క్యాబేజి, వంకాయ, బెండకాయ, కాకరకాయ, బీరకాయ, టమోట, పాలకూర, చిక్కుడు కూరగాయలు, ఆకుకూరలు స్టాల్‌లో పెట్టారు. మండల వ్యవసాయశాఖాఅధికారి డి.మరళీధర్ స్టాల్‌లో ఉన్న క్యాబేజినిప్రత్యేకంగా పరిశీలించారు. రసాయణరహిత ఆహారాలు తినడం వల్ల ప్రజా ఆరోగ్యాలు బాగుంటాయనీ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కొనుగోలు దారులకు వివరించారు. యూనియన్ ఇన్‌చార్జ్ పి.సుబ్బమ్మ, ఐసిఆర్‌పిలు మురళీమోహన్, జయంతి, చంద్రకళ, అశ్వనీ, శివమ్మ, అన్నమ్మ, చిన్న దరగస్వామి పాల్గొన్నారు.

## బురుజుల గ్రామంలో నీటి సమస్య పరిష్కారించండి



**పత్తికొండ,జనవరి 19,ప్రభాతవార్త:** పత్తికొండ నియోజకవర్గం మద్దికేర మండల పరిధిలోని బురుజుల గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని వెంటనే పరిష్కారించాలని సిపిఐ శాఖ కార్యదర్శి శ్రీనువాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు బురుజులలో నీటి కష్టాలు ఏళ్ళ తరబడి ఉన్న అధికారులు కాని పాలకులు కాని పరిష్కారించడంలో ఘోరంగా విఫలమయ్యారని, ఎంతమంది నాయకులు మరిని నీటి సమస్య అలాగే ఉందన్నరు. గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం వలన గ్రామానికి తాగునీరు అందించలేక పోతున్నారని, దీంతో ప్రజల కష్టాలు వర్ణణాతీమని, ఇప్పటికైన అధికారులు స్పందించక పోతే జిల్లా కలెక్టర్‌కు ప్రజలతో కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## రూ. 3 లక్షలకు టెంకాయల వేలం పాట



**ఆస్పరి, జనవరి 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో వెలసిన శ్రీదస్తగిరి స్వామి 270 వ ఉరుసు సంధర్భంగా దర్గా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, రామకృష్ణారెడ్డి, చిన్నయప్ప, కృష్ణమేర్తి, మనోహర్‌రెడ్డి, దర్గా ముని మనవళ్ళు ఆధ్వర్యంలో టెంకాయల వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 11 మంది పాటదారులు పాల్గొనగా హోరాహోరిగా జరిగిన వేలం పాటను ఆదోనికి చెందిన సర్వర్‌బాష అనే వ్యక్తి రూ.3లక్షలుకు దక్కించుకున్నారు, గత ఏడాది రూ.1.70లక్షలకు పాడగా ఈ ఏడాది రూ.3 లక్షలకు పోవడంతో దర్గాకు రూ.1.30 లక్షలు ఆదాయం వచ్చిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేలం పాటలో మనోహర్‌రెడ్డి, దర్గా వంశీకులు మున్‌తాన్ హీరో సాహెబ్, షంషుద్దీన్ సాహెబ్, హాఫీజ్ రహింతుల్లా సాహెబ్, దాద పీరా సాహెబ్, రోషన్‌పీరా, సాహెబ్, నాగేంద్ర,వెంకటరామయ్య, కొండయ్య పాల్గొన్నారు.

# అనాధ విద్యార్థిని భవిష్యత్తుకు భరోసా..!

– విద్యాకుసుమానికి జిల్లా కలెక్టర్ ఆర్థికసహాయం – ఉన్నత విద్యకు లక్షరూపాయల చెక్కు అందజేత – జిల్లా కలెక్టర్ జి రాజకుమారి




**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధిః** మట్టిమిద్దె కూలిపోవడం వల్ల అనాధగా మారిన విద్యార్థిని విద్యాకుసుమాన్ని అక్కున చేరు ్చకొని అమ్మాయి ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థికసాయాన్ని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక ఆర్జీల స్వీకరణ అనంతరం మట్టిమిద్దె కూలిపోవడంతో కుటుంబాన్ని కోల్పోయిన విద్యార్థిని ఉన్నత విద్య (ఇంటర్మీడియేట్) కోసం లక్షరూపాయల విలువైన చెక్కును కలెక్టర్‌చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 25 వేల మంది మట్టిమిద్దెల్లో నివసిస్తున్నారని తెలిపారు. అకాల వర్షాల కారణంగా మట్టిమిద్దెలు కూలిపోయి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలతో భాగంగా రెవిన్యూ యంత్రాంగం ద్వారా వారం రోజులు ముందుగానే మట్టిమిద్దె నివాసితులకు నోటీసులు జారీచేయడం జరిగిందన్నారు. అయినప్పటికి అకాలవర్షాల తీవ్రత కారణంగా చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామానికి చెందిన కుటుంబం తీవ్ర విషాదాన్ని ఎదుర్కొందన్నారు. ఆ కుటుంబంలో తల్లిదండ్రులు, ముగ్గురు కుమార్తెలు నివసించేవారని మట్టిమిద్దె కూలిపోవడంతో భార్యభర్తలు మరియు ఇద్దరు కుమార్తెలు మృతిచెందారని తెలిపారు. కుటుంబానికి చెందిన తలుపురెడ్డి గురులక్ష్మీ ప్రసన్న అనే విద్యార్థిని ప్రొద్దుటూరు వసతి గృహంలో పదవతరగతి చదువుతుండడంతో ప్రాణాలతో భయటపడిందన్నారు. సదరు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల నష్టపరిహారం మంజూరుచేయడంతో పాటు ప్రాణాలతో బయటపడ్డ బాలిక భవిష్యత్తు దృష్ట్యా రూ.2 లక్షలు ఆమె అమ్మమ్మకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం విద్యార్థిని పదవతరగతి పూరి ్తచేసిన నేపద్యంలో ఆమె ఇంటర్మీడియేట్ విద్య కొనసాగించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా లక్షరూపాయల ఆర్థికసాయం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తోపాటు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జనవరి 30న ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి ఈనెల 30న ప్రత్యేక సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా జనవరి 30న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన జిలా ్లస్థాయిలో పరిష్కరించగల సమస్యలను ఆర్జీ స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు సంబంధించిన ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై ఆర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ వివరించారు. అలాగే ఉద్యోగులపై నమోదైన క్రమశిక్షణారాహిత్య సంబంధిత కేసులు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండడం వల్ల పదోన్నతులు, ఇంక్రిమెంట్లు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అటువంటి కేసులకు సంబంధించి ఆర్జీలు కూడ కార్యక్రమంలో పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది



**హొళగుంద, జనవరి 19, ప్రభాతవార్త;** టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన నడుస్తోందని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది ఆరోపించారు. సోమవారం మండలకేంద్రమైన హొళగుందలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామంలో మందా సల్మాన్‌పై దాడి చేయడం చాలా దారుణమన్నారు. రాష్ట్రంలో అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి నారాలోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం కొనసాగుతుందన్నారు. ఇలాంటి అరాచక పాలనకు ప్రజలే బుద్ధిచెబుతారని హెచ్చరించారు. మాల మహానాడు హొళగుంద మండల కన్వీనర్ మల్లికార్జున,రంగస్వామి,శేఖన్న,ఉచ్చీరప్ప, మల్లప్ప పాల్గొన్నారు.

## స్కూల్లో బుక్స్‌ను ధ్వంసం చేసిన ఆకతాయిలు



**పత్తికొండ రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కి ఆకతాయిలు చేరి గేటు, తరగతిగది తాళాలు పగలగొట్టి నాలుగు తరగతి గదిలో పుస్తకాలను ధ్వంసం చేసి తరగతి గదిలోనే మద్యం సేవించిన సంఘటన చోటు చేసుకుంది. సంక్రాంతి సెలవులు అనంతరం సోమవారం స్కూల్ కి వద్దకు చేరుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు ఈ సంఘటన వెలుగు చూసింది. వెంటనే పై అధికారులకు తెలియజేయడంతో మండల విద్యాధికారి జీ రమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సంఘటనను గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ దృష్టికి తీసుకెళ్లారు. మున్ముందు ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు గ్రామంలో ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సైబరు నేరాలగురించి అవగాహణ



**కోవెలకుంట్ల, జనవరి 19, ప్రభాతవార్త :** సైబరు నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహణ కలిగి ఉంటే మీరువారి చేతిలో మోసపోరని యస్ఐ మల్లిఖార్జునరెడ్డి చెప్పారు.సోమవారము సాయంత్రము స్థానిక పాండురంగ స్వామి దేవాలయ వద్ద ఉన్న యువకులను పిలిపించి వారికి సైబరు నేరగాళ్లు ఎలా మిమ్ములను వారి ట్రాప్‌లో వేస్తారనే విషయాలపై వారికి పూర్తి అవగాహణ కల్పించారు.

## రైతులు సాగుచేసిన ప్రతిపంటను నమోదు చేసుకోవాలి



**పగిడ్యాల, జనవరి 19, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాల రైతులు సాగుచేసిన ప్రతి పంటను నమోదు చేసుకోవాలనీ మండల వ్యవసాయశాఖాధికారి డి.మురళీధర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శనగ, మినుము, కంది పంటను నమోదు చేసుకుంటే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధరకు అమ్ముకునే అవకాశంవుందన్నారు. అదేవిధంగా స్మార్టుఫోన్ ఉన్న ప్రతిరైతు ఎపిఏఐఎంఎస్ ఎపిపి డౌన్లోడ్ చేసుకుని ఎంపిఐఎన్ జనరేట్ చేసుకోవాలన్నారు. దీనివలన రైతు నేరుగా తాము చేసిన పంటనమోదు అయినదో లేదో తెలుసుకోవచ్చన్నారు. పంటలకు సంబంధించిన చీడపీడల నివారణ గురించి, అలాగే వాతావరణ సూచనలును కూడా తెలుసుకోవచ్చన్నారు. వీటితో పాటు 11అంకెల రైతు విశిష్ట సంఖ్యను కూడా నమోదు చేసుకొనవలెననీ మండల వ్యవసాయశాఖాధికారి మురళీధర్ తెలిపారు.

## త్వరలో పైపులైన్ పనులు పూర్తి చేస్తాం..!



**మంత్రాలయం, జనవరి 19, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో వేస్తున్న తాగునీటి పైపులైన్ పనులు త్వరలో పూర్తి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం పైపులైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని తుంగభద్ర నది నుంచి సుమారు 2 కి.మీ. వరకు ఈ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. రూ.83 లక్షలు జల్ జీవన్ మిషన్ నిధులతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసి గ్రామ ప్రజలకు పుష్కలంగా తాగునీరు అందిస్తామన్నారు. వీరి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్, కాంట్రాక్టర్ వీరశేఖర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

## తేదేపాలో వర్గపోరు లేనట్లేనా..?

– వర్ధంతి రోజున ఒక్కటైన మండల ముఖ్య నాయకులు



**మద్దికెర, జనవరి 19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో తేదేపాలో వర్గ విబేధాలు ఉండేవి. వర్గ విబేధాలను పక్కన పెట్టి మండలకేంద్రంలో టీడీపీ పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా విచ్చేసి ఆదివారంనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. బస్టాండు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలో ఉన్న ప్రధాన నాయకులు అందరూ ఒకేసారి ఈ కార్యక్రమానికి రావడంతో టీడీపీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్ధంతిని పెరవలి, అగ్రహారం, ఎడవల్లి తదితర గ్రామాల్లో నిర్వహించారు. టీడీపీ నేతలు గూడూరు ధనుంజయుడు, రాజన్న, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్‌గౌడ్, రంగయ్య, పారా రాఘవేంద్ర, గడ్డం మల్లి, రామంజి, ఆనంద్, హుసేన్‌పీరా పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫ్యామిలి సర్వేకు సహకరించండి

**వెల్దుర్తి, జనవరి 19, ప్రభాతవార్త :** యునైటెడ్ ఫ్యామిలీ సర్వేకు సహకరించాలని వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ సర్వే చేయించుకోని కుటుంబాలకు తీవ్రనష్టం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## స్థలాలు,హద్దులు చూపాలని ధర్నా





**ఆదోనిలీగల్, జనవరి 19, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని అంబేడ్కర్ నగర్ పేద ప్రజలు తమకు ఇంటి పట్టాలకు స్థలాలు, హద్దులు చూపించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఈరన్న, సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ సుమారు 17 సంవత్సరాల క్రితం రూ.2100 చొప్పున డీడీలను దాదాపు 250 మంది కట్టారని, వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఇంటి పట్టాలు ఇచ్చిన వారందరికీ స్థలాలు చూపించి హద్దులు చూపాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి పట్టాలు ఇచ్చిన వారందరికీ ఇంటి స్థలాలు చూపించి హద్దులు చూపించాలన్నారు. అనంతరం తహసీల్దార్ శేషఫణికి వినతి పత్రం అందించారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలాలు, హద్దులు చూపించి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంబేడ్కర్ నగర్ కాలనీ మహిళలు, ప్రజలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేమన పద్యాలు నేర్చుకుంటే నైతిక విలువలు పెరుగుతాయి



**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి :** యోగి వేమన రచించిన పద్యాలు సమాజానికి నైతిక బోధనను అందించాయని చిన్న తనం నుండే వాటిని అద్యయనము చేయడము ద్వారా వ్యక్తిత్వ వికాసము సాద్యమవుతుందని కలెక్టరు రాజకుమారి అన్నారు. సోమవారము పిజిఅర్‌యస్ హాల్లో యోగి వేయన జయంతి సందర్బముగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. కలెక్టరు వేయన చిత్రపటానిక పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అనంతరము అమె మాట్లాడుతూ యోగి వేమన పద్యాలు సామాజిక సమానత్వం మానవతా విలువులు నిజాయితీ కష్టపడి జీవించడము వంటివ అంశాలను బలముగా ప్రతిపాదిస్తాయని చెప్పారు. మన సంస్కృతిక వారసత్వాన్ని బాతరాల వారికి అందించాల్సిన బాద్యత మనపై ఉందన్నారు. వేమన పద్యాలు ఇప్పటికి ప్రాదాన్యతను కోల్పోకుండా సామాజానికి మార్గనిర్దేశం చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ పరంగా అదికారికంగదా ఏడాది పొడువునా నిర్వహించాల్సిన జయంతి వర్ధంతి వేడుకలు జాబతితాను ముందుగానే సిద్ధం చేఇ జిల్లా అదికారులకు పంపడము జరిగిందని కలెక్టరు చెప్పారు. సంబందిత నెలల్లో .జరిగే జయంతి, వర్ధంతి కార్యక్రమాలపై ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్లాని అదికారులకు సూచించారు.

## అర్టిసి కండెక్టరు బ్యాగుపై దొంగలు పడ్డారు



**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి :** దొంగలు ఉన్నారు జాగ్రతంగా అంటు అన్ని అర్టిసి బస్టాండులో అర్టిసి అదికారులు ప్రయాణికులను హెచ్చరిస్తుంటారు అయితే ఏకంగా కండక్టరు క్యాస్ బ్యాగుపైనే దొంగలు పడ్డ సంఘటన సోమవారము చోటు చేసుకుంది. సోమవారము నంద్యాల నుండి బనగానపల్లెకు బయలు దేరిన పల్లెవెలుగు బస్సు మద్యహ్నాము పుల్ రద్దీతో బయలు దేరింది.అయితే కండక్టరు టికెట్లు పూర్తి చేసుకుని క్యాస్ బ్యాగులో చెయ్య పెట్టగా అందులో ఒక్క నోటు కూడా కనపించక పోవడముతో బస్సు అపి చెక్ చేసుకున్నారు. ఈ సంఘటన నంద్యాల, బపగానపల్లె మద్దలో చోటు చేసుకుంది. అయితే దొంగలుతమ పని ముటగించుకుని చాపరేవుల, తొడర్బేరు అప్రాంతాములో బస్సు దిగి పోయినట్లు తెలుస్తోంది. మొత్తం మీద కండక్టరు క్యాస్ బ్యాగునే కాజేశారు.

## పల్నాడు జిల్లాలో దళితుని హత్యను ఖండిస్తున్నాం..!

**వెల్దుర్తి, జనవరి 19, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో జరిగిన దళితుడి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దాదిపోగు నవీన్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన ముఖ్యనాయకులతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మంద సాలోమోన్ అనే దళితున్ని హత్య చేయడం చాలా బాధకరమన్నారు.అతను ఒక పార్టీకి కార్యకర్తనే కాదు ఒక కుటుంబానికి పెద్దగా ఉన్నాడని ఆ కుటుంబం నేడు అనాధ అయ్యిందన్నారు.రాజకీయ విబేధాలతో ఈహత్య జరిగిందని ఆయన ఆరోపించారు.దోషులెవరైనా సరే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహారించి రాజకీయాలకు అతీతంగా కఠినచర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థికసహాయం అందించి, ఆ కుటుంబానికి పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జయన్న,జిల్లానాయకులు టైలర్‌రాముడు,ప్రకాష్,నగేష్‌తో పాటు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలకు పూర్వపు విద్యార్థుల చేయూత



**వెలుగోడు, జనవరి 19, ప్రభాతవార్త :** తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహాయంగా దాదాపు రూ.50 వేల రూపాయలను వెచ్చించి పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు గదికి టైల్స్, పెయింటింగ్ వేయించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు రెండు నెలల క్రితం సిల్వర్‌జూబ్లీ ఫంక్షన్ నిర్వహించుకున్నారు. తమ వద్ద ఇంకా మిగిలిన డబ్బుతో పాఠశాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో హెచ్ఎం గదికి అన్ని హంగులు కల్పించారు. సోమవారం మరమ్మత్తులు చేసిన గదిని ప్రధానోపాధ్యాయుడు మాలిక్‌ఖాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. హెచ్ఎం మాట్లాడుతు పాఠశాలకు పూర్వపు విద్యార్థుల సేవలు అభినంధనీయమన్నారు. పూర్వపు విద్యార్థులు నూలా వెంకటరమణ ఆచారి, మాభాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భీమా చెక్కు అందజేసిన మేనేజర్



**వెలుగోడు,జనవరి 19,ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణానికి చెందిన గాదె గురు లక్ష్మీదేవి 12.09.2025న పొలంలో పని చేస్తూ ప్రమాదశాత్తు ట్రాక్టర్ మీద నుండి పడి మృతిచెందింది. అయితే ప్రాథమిక సహాకార సంఘంలోను ఉన్నందున ప్రమాదపు భీమా వర్తించింది. సోమవారం రూ.2 లక్షల ప్రమాద భీమా చెక్కును మృతురాలుభర్త గాదె.రామాంజ నేయులు కుటుంబానికి అందజేశారు. పిఏసి పర్సన్ ఇన్‌చార్జ్ ఎం.శివశంకర్‌రెడ్డి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మేనేజర్ జి.సుధారాణి, సూపర్‌వైజర్ శ్రీవాణి, సంఘం డైరెక్టర్లు రాజశేఖర్‌రెడ్డి,. శ్రీనువాసులు, సీఈఓ బి.జంబులయ్య, టిడిపి మండల నాయకులు అన్నారపు శేషిరెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మిత్ర బృందం ఔదార్యం



**నందికొట్కూరు, జనవరి 19, ప్రభాతవార్త :** తమతో పాటు చదువుకున్న మిత్రుడు హఠాత్తుగా అనారోగ్యంతో మృతిచెందడంతో అతని మిత్రబృందం ఆర్థిక సమాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. పట్టణంలోని సి.యస్.ఐ.పాలెం కు చెందిన చెరుకు మారెన్న(అలియాస్ బాస్కర్) నందికొట్కూరు మున్సిపాల్టిలో వాటర్ మెన్‌గా పని చేస్తు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న 1985-86 బ్యాచ్ 10వ తరగతి చదువుకున్న మిత్రులు వెంకటరమణ, శ్యామ్‌సుందర్, బద్రీనాథ్, సురేష్‌రెడ్డి, రామయ్య, అందరు కలిసి మృతుని కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చి సోమవారం మృతుని భార్యకు రూ. 65 వేలు నగదు మరియు నిత్యాసర వస్తువులు (కలిపి లక్ష రూపాయలు) అందజేసారు. ముందుగా మారెన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. బాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ విద్య పరీక్షలకు విద్యార్థులు హాజరు కావాలి

**ఆస్పరి,జనవరి 19,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 21న జరిగే పర్యావరణ విద్య పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థులు తప్పకుండా హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 21న నైతికత మానవ విలువలు పై 23న పర్యావరణ విద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు, మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్ష ఫీజు చెల్లించిన ప్రతి విద్యార్థి ఈ పరీక్షకు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ పరీక్షలు రాయని వారు పబ్లిక్ పరీక్ష రాసిన వారికి మార్కులిస్టులు రావని ఆయన తెలిపారు. దీనిని విద్యార్థులు గమనించి ప్రతి విద్యార్థి రెండు తేదీలలో పరీక్షలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## నేటి నుండి శ్రీసూర్యనారాయణస్వామి ఆలయంలో తి.తి.దే.ధార్మిక కార్యక్రమాలు



**నందికొట్కూరు, జనవరి 19, ప్రభాతవార్త:** పవిత్ర మాఘమాసాన్ని పురస్కారించుకొని పట ్టణం కోటవీధిలోని శ్రీసూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు ఈ నెల 20 నుండి 23 వరకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్.మల్లు వేంకటరెడ్డి, ఆలయ నిర్మాహకులు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు నాలుగు రోజుల పాటు ప్రతి రోజు స్థానిక భక్త సమాజంచే భజనలు, ఆదిత్యహృదయం పారాయణం, తెలుగు పండితులు మరియు ప్రధానోపాధ్యాయులు డాక్టర్.చిన్నావుల వేంకటరాజారెడ్డి చే శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాలలో భక్తులు విరివిగా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణం శర్మ, స్కాలర్స్ పాఠశాల కరసా ్రండెంట్ కాళ్ళూరి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, జి.బాస్కర్‌రెడ్డి, బి.వి.రమణారెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేష్, కాంతారెడ్డి, మోహన్‌రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.శివశంకర్‌రెడ్డి, శ్రీసాయిరాం విద్య సంస్థల అధినేత సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## చెత్తకుప్పలు, పేడ దిబ్బలు లేకుండ చేయాలి..



**పత్తికొండ,జనవరి 19,ప్రభాతవార్త:** చెత్తకుప్పలు, పేడ దిబ్బలు లేకుండా చూడాలని జిల్లా కో–ఆర్డీనేటర్ మంజులవాణి అధికారులకు సూచించారు. సోమవారం పత్తికొండడ, ఆదోని, కర్నూలు డివిజన్ల పరిధిలోని డిప్యూటి ఎంపిడివో మరియు పంచాయితీ సెక్రెటరీలకు స్థానిక ఎల్టీసెంటర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఐవిఆర్ కాలు వివిధ సమస్యలపైన ప్రధానంగా చెత్తకుప్పలు, పేడ దిబ్బలు లేకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయితీలో ఘన వ్యర్థాలు నిర్వహణ విధానాలు గురించి సూచిక ప్రశ్నల జవాబులు ద్వారా విపులంగా ఆర్గదర్శకాలుజారీ చేయబడినవి ప్రగతి సమీక్షలు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. క్షేత్రస్తాయి పరిశీలించి ప్రగతి సమీక్షించుకొని నిర్ధారించుకోవాలని, నాలుగు అంశాలు ప్రతి గ్రామపంచాయితీలో రోడ్డు మార్గాన ఎటువంటి చెత్తకుప్పలు లేకుండా గ్రామాల్లో చూడాలని ఆమె తెలిపారు. అలాగే రైతులు నుండి ఒప్పందం ద్వారా సేకరించి పశువులు పేడ కలిపి తడి చెత్తతో పొడి చెత్తతో కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని చెత్త నుండి సంపద తయారు చేయాలి, 100 కేజీల తడిచెత్తను స్వీకరించుట ద్వారా కనీసం 3000ల కేజీల మూడు టన్నులు తడి చెత్త సేకరించుట పొడి చెత్త కుటుంబాల దుకాణాలు వివిధ సంస్థలు నుండి పొడి చెత్తను సేకరించి సంపదను తయారు చేయాలని ఆమె తెలిపారు. దాదాపు 30 మంది అధికారులు పాల్గొన్నారు.

## అనిమల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**తుగ్గలి, జనవరి 19, ప్రభాతవార్త :** మండల పరిదిలోని రాంపల్లి గ్రామంలో అనిమల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ కు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడుతో కలిసి గ్రామ టిడిపి నాయకుడు గవిని రామాంజనేయులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు అనిమల్ హాస్టలను ఏర్పాటుచేయడం ద్వారా రైతులకు అన్ని విధాలుగా ఉపయోగం ఉంటుందన్నారు. పశువుల సంరక్షణ రైతులకు జీవనోపాధితో పాటు రైతులకు అన్నివిధాలుగా ఆర్థికఆదాయం చేకూరుతుందన్నారు, దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేఈ రాంపల్లిలో అనిమల్ హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## 21న తంగరడోనలో తెలుగు రాష్ట్రాల భజన పోటీలు

**ఆస్పరి, జనవరి 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలసిన శ్రీచింతల ముని నల్లారెడ్డి స్వాముల 36వ ఆరాధన మహోత్సవాలు సంధర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ భజన పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.20 వేలు, 2వ బహుమతి రూ.15 వేలు, 3వ బహుమతి రూ.14 వేలు, 4వ బహుమతి రూ.12 వేలు, 5వ బహుమతి రూ.11 వేలు, 6వ బహుమతి రూ.10 వేలు, 7వ బహుమతి రూ.8 వేలు, 8వ బహుమతి రూ.6 వేలు, 9వ బహుమతి రూ.4 వేలు నగదును అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ భజన పోటీలలో పాల్గొనే జట్లు 21వ తేదీ సాయంత్రం లోపు రూ.400 ఎంట్రీఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని వారు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు 1,03,516 విరాళం



**బనగానపల్లె, జనవరి 19, ప్రభాతవార్త :** మండలంలోని నందవరం గ్రామంలో వెలిసి న శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు నంద్యాల జిల్లా బనగానపల్లె వాస్తవ్యులు వి.బీ.శంకర రెడ్డి ధర్మపత్ని వెంకట లక్ష్మమ్మ గారు వారి కుమారుడు వి.బీ రాహుల్ రెడ్డి ధర్మపత్ని చరితా రెడ్డి వారి కుమారుడు కుతుహస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 1,03,516/ రూ చందాను ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ల సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గోళ్లకు కావల్సింది పేదలు కడపునిండా తినడము

: రోజు 200మంది ఉచితంగా పప్పురొట్టే, పుల్కాలు, కర్రి



**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెయ్యలేని పనిని ఒక అర్యవైశ్యుడుపారిశ్రామిక వేత్త, గోళ్ల రాజేస్ చేస్తున్నాడు అయనకు కావల్సింది ఒక్కటే పేదలు అకలితో అలమటించకుండా కడపునిండా తినాలనే సంకల్పమే గోళ్ల ద్యేయమని నిర్వాహకుడు నూరుభాష అన్నారు. నంద్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపములో రెండు వందల మంది నిరాశ్రయులకు ఉచితంగా పుల్కాలు, జొన్న రొట్టే పప్పు, కర్రీ కలర్‌రైస్సు పంపిణీ చేశారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త సామాజిక వేత్త గోళ్ల రాజేష్ అదేశాలతో నంద్యాల పట్టణంలో పేద నిరాశ్రయులకు దాదాపు 200 మంది అకలి తీర్చారు. నిర్వహకుడు నూరుబాష మాట్లాడుతూ గంతలో నుండి కూడా గోళ్ల రాజేష్ అద్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు తన ద్వారా చేయిస్తున్నందుకు గోళ్ల రాజేష్‌కు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు మూడునర్రనెలల నుండి నంద్యాల నియోజక వర్గంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు అర్థిక సహాయ సహకారాలు పేదలకు కేవలము ఒక్క రూపాయకే అహర పదార్థాలు రుచి కరమైన కలర్ రైస్ కర్రి అందించారన్నారు. పేద నిరాశ్రయులకు ఉచితంగా పుల్కాలు కర్రి పప్పు రొట్టే కలర్‌రైస్ అందించిమని అదేశించడము జరిగిందన్నారు. రానున్న కాలంలో గోళ్ల రాజేస్ మరిన్ని సేవాల కార్య క్రమాలు నంద్యాల నియోజక వర్గంలో అందించనున్నారని చెప్పారు. హ్యూమన్ రైట్సు సీమ ఇంచార్జి యన్‌యండి ఫయాజ్ మాట్లాడుతూ గతంలో కూడ గోళ్లరాజేష్ అద్వర్యంలో 200 మందికి పేదనిరాశ్రయులకు పంపిణీ చేశామని చెప్పారు. చాంద్‌బాష,మన్సూర్ మహమ్మద్ మొహమ్మద్ ఫాజిల్ పాల్గొన్నారు.

## ఎఫ్ఐఆర్ కాపీని వాట్సాప్ ద్వారా పొందొచ్చు..



**మద్దికెర, జనవరి 19, ప్రభాతవార్త ;** మండలంలోని ప్రజలకు ఎస్ఐ హరిత సోమవారం ముఖ్య సూచనలు తెలియజేశారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసు వివరాల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న ఎఫ్ఐఆర్ కాపీని సెల్‌ఫోన్‌లో వాట్సాప్‌లో 9552300009 నంబర్ వాట్సాప్‌లో సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పంపిస్తే, మీకు వచ్చిన సమాచారంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎంపిక చేసుకుని అందులో ఎఫ్ఐఆర్ నంబర్ ఎంటర్ చేస్తే, సులభంగా, ఉచితంగా ఎఫ్ఐఆర్ కాపీ డౌన్‌లోడ్ అవుతుందని ఎస్ఐ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు రాకుండానే ఎఫ్ఐఆర్ వివరాలను పొందవచ్చన్నారు.

## ఇరుముడి బియ్యం,ఎండుకొబ్బరి వేలం పాటలు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 19, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం సోమవారంనాడు కార్తికమాసం, మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు సమర్పించిన ఇరుముడి బియ్యంకు,ఎండు కొబ్బరికి దేవస్థానం అధికారులు మల్లికార్జున కల్యాణ మండపం నందు బహిరంగ వేలంను నిర్వహించారు. ఈ వేలం పాటల్లో శ్రీపవన్ సూర్య ట్రేడర్స్‌వారు అన్‌లైన్ టెండర్‌లో రూ.101/-కు ఎండుకొబ్బరిని దక్కించుకున్నారు. అదే విధంగా డోన్‌కు చెందిన వ్యక్తి ఇరుముడి బియ్యంను రూ.20/-లకు దక్కించుకున్నారు. ఈ వేలంపాటను దేవస్థానం అదికారులు అమెదం తెలిపారు.

